## క్లుప్తంగా

### ముగ్గురు దివ్యాంగులకు పింఛన్ అందజేత


రామలక్ష్మికి పింఛన్ అందజేస్తున్న నాయకులు

**బుచ్చెయ్యపేట:** శింగవరం గ్రామానికి చెందిన ముగ్గురు దివ్యాంగులకు రూ.5వేల చొప్పున పింఛన్ మంజూరైంది. శింగవరంలో ఇటీవల ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగులైన రేణం రామలక్ష్మి, పడాల సంతోషికుమారి, బండి కుమార్‌లు పింఛన్ మంజూరు చేయాలని ధర్మశ్రీని కోరారు. స్పందించిన ఆయన వారికి పింఛన్ మంజూరు చేశారు. ఆ సొమ్మును వైఎస్సార్‌సీపీ నాయకులు వేపాడ మధు, గుడాల ఆనంద్,రేణం సోమునాయుడు తదితర్లు బుధవారం అందజేశారు. దివ్యాంగులు విప్ ధర్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు.

### ఆలయంలో షెడ్ ప్రారంభం


షెడ్డును ప్రారంభిస్తున్న గ్రామ నాయకులు

**రావికమతం:** కొత్తకోట శివాలయంలో దాతలు అందజేసిన రూ.2.20 లక్షల విరాళంతో భారీ షెడ్డును గ్రామ నాయకులు, సీనియర్ సిటిజన్లు ప్రారంభించారు. కొత్తకోట గ్రామంలో ఒకే ప్రాంగణంలో శివ,కేశవలు కొలువు తీరిన ఆలయం ఇది. ఇక్కడ షెడ్ లేకపోవడం వల్ల భక్తులు పడుతున్న ఇబ్బందులను గమనించిన దాతలు మాజీ ఎంపీపీ కోట రమణమ్మ గాంధీ దంపతులు, దుప్పట్ల రమేష్, శ్రీను సోదరులు,కడిమిశెట్టి రాజా,ఉల్లూరి రాజు దంపతులు రూ.2.20 లక్షల వ్యయంతో భారీ షెడ్డు నిర్మించారు.దీనిని బుధవారం ప్రారంభించారు.

### ప్రమాదబాధితుడికి ఆర్థిక సాయం


రూ.20 వేలు అందజేస్తున్న మిత్రులు

**రావికమతం:** వ్యాన్ ఢీకొనడంతో తీవ్ర అనారోగ్యంతో మంచంపై ఉన్న కొత్తకోట పడమటి శ్రీనివాసరావు అనే ప్రైవేటు టీచర్‌కు కొత్తకోట హైస్కూల్ 2009 బ్యాచ్ పదం తరగతి విద్యార్థులు రూ.20 వేలు ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు.'అనుకోని ప్రమాదం అంతులేని ఆవేదన' అనే శీర్షికన సాక్షిలో గత నెల 24న ప్రచురించిన వార్తకు పలువురు స్పందించి శ్రీనివాసరావుకు సహాయం అందించారు. పూర్వ విద్యార్థులు కూడా బుధవారం నగదు అందజేశారు.

### సత్యవరం అంగన్‌వాడీకేంద్రం సందర్శన


అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీలు చేస్తున్న డీఎస్‌వో మూర్తి

**మాడుగుల:** మండలంలో సత్యవరం అంగన్వాడీ కేంద్రం-1 నిర్వహణ బాగుందని, డీఎస్‌వో మూర్తి తెలిపారు. బుధవారం ఆయన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలతో పాటు సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాయంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విశాలక్ష్మి, శ్రీదేవి, డిజిటల్ అసిస్టెంట్ చలపతి, మహిళా పోలీసు నూకరత్నం, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్త జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాభివృద్ధికి సహకరించాలి

**దేవరాపల్లి:** ఇంటి పన్నులను ప్రజలంతా సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధి సహకరించాలని ఎ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ కోరారు. ఎ.కొత్తపల్లిలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఆయన సమగ్రంగా వివరించారు. వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ సత్య వెంకటరమణ, ఉప సర్పంచ్ పండూరు సరువునాయుడు, పంచాయతీ కార్యదర్శి టి.పవన్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




రత్నంపేటనలో రోగులకు చికిత్స చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరాజు


వైద్యశిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రామకృష్ణ


మేడివాడలో జరిగిన వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు

# విద్య,వైద్య రంగాలకు సీఎం జగన్ పెద్దపీట

**జగనన్న ఆరోగ్య సురక్షలో డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు**

**మాడుగుల రూరల్:** రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు తెలిపారు. చీడికాడ మండలం ఖండివరంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉచితంగా ఆరోగ్య సేవలు అందించిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ, 104, 108, ద్వారా రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ శిబిరంలో 350 మందికి వైద్యులు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు లాలం శారద జానకీరామ్, సర్పంచ్ శ్రీరంరెడ్డి లక్ష్మి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు సుంకర శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ సూర్యనారాయణ, ఎంపీటీసీ గెంజి స్వాతి, ఎంపీడీవో జయప్రకాశ్‌రావు, తహసీల్దారు బి.వి.లక్ష్మి, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను డిప్యూటీ సీఎం పరిశీలించారు.


ఖండివరంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలునాయుడు

**రోలుగుంట:** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పల్లెల్లో పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ లీడర్ మాజీ సర్పంచ్ తమటపు సత్యంనాయుడు అన్నారు. మండలం రత్నంపేట పంచాయతీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 270 మందికి వైద్యులు శ్రీనివాసరాజు, శ్రావణి తదితరులు వైద్యసేవలందించారు. ఎంపీడీవో ప్రభాకరరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

**ప్రజా ఆరోగ్యమే ధ్యేయం**

**బుచ్చెయ్యపేట:** ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని జెడ్పీటీసీ దొండా రాంబాబు,వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి తెలిపారు. వడ్డాదిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వైద్యులు మౌనిక,శృతి,రామకృష్ణ,కిరణ్‌కుమార్ తదితర వైద్యులు 372 మందికి వైద్య సేవలందించారు. మాజీ వైస్ ఎంపీపీ దాడి సూరి నాగేశ్వరరావు, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు, ఎంపీటీసీలు కోరుకొండ లీలావతి రమణ, ఇంటి అప్పారావు, ఎంపీడీవో సువర్ణరాజు,వీఆర్వో సుధాకర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం మండలంలోని మేడివాడలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్యస్పందన వచ్చింది. 412 మందికి వైద్యులు అశోక్‌కుమార్, సుప్రియ, శ్రీనివాస్,సురేఖ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ వజ్రపు శివ,ఎంపీటీసీ సత్యనారాయణ,మండల ప్రత్యేకాధికారి కిరణ్,తహసీల్దార్ మహేశ్వరరావు,ఎంపీడీవో వెంకన్నబాబు తదితర్లు పర్యవేక్షించారు.

**మాకవరపాలెం:** మండలంలోని వజ్రగడలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో 381 మందికి వైద్యసేవలందించారు. ఎంపీడీవో అరుణశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్,పెట్ల భద్రాచలం, కాళ్ల త్రినాథ్ పాల్గొన్నారు.

**చోడవరం:** మండలంలో జన్నవరం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరంలో 310 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గవరవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఇక్కడ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బండారు సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ దేవరపల్లి రవి పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఈవోఆర్‌డీ చైతన్య, తహసీల్దార్ తిరుమల బాబు, సర్పంచ్‌లు సన్యాసిరావు, గొర్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు పాల్గొన్నారు.


శిబిరాన్ని సందర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న అనురాధ, జగన్‌మోహన్

**దేవరాపల్లి:** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షగా నిలుస్తుందని దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. కొత్తపెంటలో స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఆయన సందర్శించి, మాట్లాడారు. ఈ శిబిరంలో 368 మందికి డాక్టర్లు జాన్, కళ్యాణి, హారిక, ఎస్.లలిత వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మజ్జి దేవి, మాజీ సర్పంచ్ రొంగలి శంకరరావు, మజ్జి రాజు, చిరికి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

**గొలుగొండ:** పాత కృష్ణదేవిపేటలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 186 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హరిప్రవీణ్, గాయత్రి, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ పందిరి సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**నర్సీపట్నం:** మండలంలోని అమలాపురం సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి వైద్యసేవలను ప్రజలకు చేరువ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో 341 మందికి వైద్య సేవలు అందించారు.ఎంపీడీవో జయమాధవి, సర్పంచ్ శెట్టి అచ్చిరాజు, ఎంపీహెచ్‌వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**కె.కోటపాడు :** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో గ్రామాల్లోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ, ఎంపీపీ జగన్‌మోహన్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వారు వైద్య సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 270 మందికి వైద్యాధికారులు నిర్మల, సుబ్రహ్మణ్యం, సాయికిరణ్, బి.సాయిరామ్, రమారెడ్డి సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శచీదేవి, ఎంఈవో డి.వి.డి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్, ఎంపీటీసీ బంగారి లక్ష్మి, సర్పంచ్‌లు బండారు ముత్యాలనాయుడు, తర్రా శేషు, బోళం కృష్ణారావు, శ్రీకాంత్ శ్రీను, పైల కోటేశ్వరరావు, పైల అమ్మాజీ, పాటూరి ఈశ్వరరావు, బండారు దేముళ్ళు తదితరులు పాల్గొన్నారు.

**నాతవరం:** మండలంలోని మర్రిపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది, ఈశిబిరంలో 529 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియ, మల్లికార్జునరావు, సర్పంచ్ మంకు రమణమ్మ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయుకుడు మంకు సాంబమూర్తి, ఎంఈవో కామిరెడ్డి వరహలబాబు, విద్యా కమిటీ చైర్మన్ బంగారు లోవరాజు పంచాయతీ కార్యదర్శి రమణ సిబ్బంది పాల్గొన్నారు.


వజ్రగడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు


కొత్తపెంటలో పరిశీలిస్తున్న జెడ్పీటీసీ కర్రి సత్యం, సర్పంచ్ వెంకటరావు


పాత కృష్ణదేవిపేటలో న్విహించిన వైద్య శిబిరం


వైద్య సేవలను పర్యవేక్షిస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


మర్రిపాలెంలోజగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

## స్వయం సహాయ సంఘాలకు రుణమాఫీ నగదు అందజేత


**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన డ్వాక్రా సభ్యులు**

**మాడుగుల:** మండలంలో జాలంపల్లి పంచాయతీ శివారు కామకూటం, కొండవీధి గిరి గ్రామాల్లో రెండు స్వయం సహాయ సంఘాలకు రుణమాఫీ నగదును బుధవారం డిప్యూటీసీఎం.బూడి ముత్యాల నాయుడు అందజేశారు. ఈ రెండు సంఘాలకు గతంలో రుణమాఫీ మంజూరు కాకపోవడంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన డిప్యూటీ సీఎంకు తమ సమస్యను మహిళలు తెలిపారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి ఎస్ఈఆర్‌పీ అధికారుల ద్వారా సమస్యను పరిష్కరించారు. పోతురాజుబాబు సంఘానికి మంజూరైన రూ.3.42లక్షలు, శ్రీపోతురాజు సంఘానికి మంజూరైన 1,89,693 రూపాయల చెక్కులను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముడు రమణమ్మ,ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ఎంపీపీలు తాళ్ళపురెడ్డి వెంకట రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, జాలంపల్లి సర్పంచ్ దారా మల్లేశ్వరి చిన్ని, ఉపసర్పంచ్ బోరలక్ష్మి, డ్వాక్రా సంఘాలు సభ్యులు పాల్గొన్నారు. నిధులు మంజూరు చేయించిన డిప్యూటీసీఎం బూడికి గిరిజన డ్వాక్రా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


రుణమాఫీ చెక్కును అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

## పలువురికి సన్మానం

**రావికమతం:** కొత్తకోట శివకేశవ ఆలయంలో 160 రోజులపాటు రామాయణ,మహాభారతం,శివ మహాపురాణ ప్రవచనాలను అందించి పలువురి మన్ననలు పొందిన రిటైర్డ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు బేతా నూకరాజు, ఆధ్యాత్మిక వేత్త గుమ్ముడు రామారావు, సొంత నిధులు రూ.5లక్షలతో గ్రామంలో శ్మశానవాటికను అభివృద్ధి చేసిన కొత్తకోట మాజీ సర్పంచ్ బేతా రాజారావులను పలువురు బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ,శివాలయ కమిటీ చైర్మన్ దొరబాబు,విష్ణు ఆలయ కమిటీ చైర్మన్ నానాజీ, ముఖ్యనాయకులు శీలం శంకర్రావు, కుంచా శంకర్రావు,కేదారిశెట్టి గున్నాజీరావు,బేతా పాండు తదితరులు పాల్గొన్నారు.


నూకరాజు మాస్టారును సన్మానిస్తున్న గ్రామ నాయకులు, పెద్దలు

## రక్షణగోడలు లేక ప్రమాదకరంగా కందిగెడ్డ వంతెన

**కె.కోటపాడు :** మండలంలో గవరపాలెం-కె.జె.పురం గ్రామాల మధ్య కందిగెడ్డపై గల వంతెన ప్రమాదకరంగా మారింది. ఈ వంతెన నిర్మాణం జరిగి సుమారు 25 ఏళ్ల గడుస్తున్నా నేటికీ వంతెనపై రక్షణగోడల నిర్మాణం జరగలేదు. ఈ వంతెనపై నుంచి కె.కోటపాడు మండలంలోని గ్రామాల ప్రజలు విజయనగరం, కొత్తవలస ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారు. పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తాయి. వంతెనపై ఎదురెదురుగా వాహనాలు తప్పించుకునే సమయాల్లో రక్షణ గోడలు లేక వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించాలని వాహన చోదకులు కోరారు.


రక్షణగోడలు లేని కందిగెడ్డ వంతెన

## రూ.10 లక్షలతో మరిడితల్లి గుడి నిర్మాణం

**నాతవరం:** గ్రామాల్లో ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం టీటీడీ ద్వారా నిధులు మంజూరు చేయడం ఆనందాయకమని వైఎస్సార్‌సీపీ నాయుకుడు జిల్లేడుపూడి మాజీ సర్పంచ్ లాలం లోవ అన్నారు. జిల్లేడుపూడి పంచాయతీ శివారు ఆర్.వెంకయ్యపాలెంలో శ్రీమరిడిమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ టీటీడీ ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేశారు. దానిలో మొదట విడత కింద రూ 3.30 లక్షల బిల్లు మంజూరు చేయడంతో బుధవారం ఆలయంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా లాలం లోవ మాట్లాడుతూ ఎమ్మెల్యేకు గ్రామస్తులంతా నేఫ పడిఉంటారన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు అభినందన

**రావికమతం:** రాష్ట్ర స్థాయి బాల్‌బాడ్మింటన్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి, ఉమ్మడి విశాఖ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి న టి.అర్జాపురం హైస్కూల్ విద్యార్థినులను ఆ హైస్కూల్ హెచ్ఎం, పీడీ, ఇతర ఉపాధ్యాయు లు బుధవారం అభినందించారు. బాల్‌బాడ్మింటన్ సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలు కర్నూలు జిల్లా మహానందిలో సెప్టెంబరు 30, అక్టోబరు 1,2 తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి విశాఖ జట్టులో ఆడిన విద్యార్థినులు మత్స భాగ్య,మలిచెట్ల భీష్మనందిని ప్రతిభ కనబరిచారు.వారిని ఆ హైస్కూల్ కమిటీ చైర్మన్ ఎం. శివయ్యనాయుడు, హెచ్ఎం ఎం.కె.ఆర్.ఎస్. నాయుడు, పీడీ రమేష్‌నాయుడు, సీఆర్ఎంటీ గుంటూరు రామారావు తదితరులు అభినందించారు.


భాగ్య,భీష్మనందినిలను అభినందిస్తున్న సిబ్బంది

## గిరిజన గ్రామంలో పాఠశాల ప్రారంభం

**రోలుగుంట:** అర్ల గిరిజన పంచాయతీ శివారు లోసింగ్‌లో ఏర్పాటు చేసిన పాఠశాలను ఎంఈవో-1 జాను ప్రసాద్, ఎంఈవో-2 జగ్గారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నాగభూషణం,ఏకానర్సింహమూర్తి తదితరుల పాల్గొన్నారు, పాఠశాల ప్రారంభించడంపై ఈ ప్రాంత గిరిజనులు, సీఐటీయూ, సీపీఎం నాయకులు గోవింద, చిరంజీవి హర్షం వ్యక్తం చేశారు.


## బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు హరికృష్ణకు అభినందన

**రోలుగుంట:** గత నెల 30 నుంచి ఈ నెల 2వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహానందిలో జరిగిన ఏపీ సబ్ జూనియర్ అంతర్ జిల్లా చాంపియన్‌షిప్ బాల్‌బ్యాండ్మింటన్ టోర్నమెంట్‌లో విశాఖపట్నం జిల్లా తరఫున హరికృష్ణ పాల్గొని స్టార్ ఆఫ్ ఆంధ్ర టైటిల్‌ను గెలుచుకున్నాడు. తమ కళాశాలకు చెందిన హరికృష్ణ టైటిల్ గెలుచుకోవడం ఆనందంగా ఉందని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సహదేవుడు తెలిపారు. బుధవారం హరికృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా సహదేవుడు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 19 వరకూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బరేలీలో పోటీలకు టీంకు వైస్ కెప్టెన్‌గా హరికృష్ణ ఎంపికైనట్టు చెప్పారు.


ఎంపికైన హరికృష్ణను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సహదేవుడు

## పెదనందిపల్లిలో శ్రమదానం

**దేవరాపల్లి:** ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువలో నిర్వహించిన శ్రమదానం స్ఫూర్తితో పెదనందిపల్లిలో బుధవారం స్థానికులు శ్రమదానం చేశారు. జంగిల్ క్లీరెన్స్ పనులు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సోమిరెడ్డి సన్నిబాబు, వైఎస్సార్‌సీపీ మండల మహిళా అధ్యక్షురాలు, స్థానిక ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానంలో మహిళలు, యువకులతో పాటు వృద్ధులు పాల్గొన్నారు. పెదనందిపల్లి శివారు సత్యనారామణ స్వామి కాలనీ నుంచి పెదనందిపల్లి జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలు, డొంకలను తొలగించారు.


శ్రమదానంలో పాల్గొన్న ఎంపీటీసీ రొంగలి నారాయణమ్మ

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నర్సీపట్నం:** రిషీ డిగ్రీ కళాశాలలో సామాజిక సేవలో భాగంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎ.గోపాలరావు ప్రారంభించారు. శిబిరంలో 90 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.రాఘవేంద్రరావు, ఎస్‌టీవో రామారావు, కళాశాల కరస్పాండెంట్ కె.సతీష్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సత్యవరంలో రుణమేళా


రైతులకు వడ్డీరాయితీ చెక్కులు అందజేస్తున్న వెంకటరమణ, ఇందుకూరి నాగరాజు

**మాడుగుల:** ఎం.కె.వల్లాపురం సహకార సంఘం పరిధిలోని సత్యవరంలో పీఏసీఎస్ కార్యదర్శి లక్ష్మణరావు ఆధ్వర్యంలో బుధవారం రుణమేళా నిర్వహించారు. 370 మంది సభ్యరైతులకు రూ. 6,86,859 వడ్డీ రాయితీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ శనివాడ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీగ్రామ శాఖ అధ్యక్షుడు ఇందుకూరి నాగరాజు, సభ్యరైతులు గోకేడ ఈశ్వరరావు, జాజుల నరసింహనాయుడు, జాజుల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ చోడవరం 9వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టులో**
I.A.No. 18/2019 in O.S.No. 156/2013
బుద్ధా శ్రీనివాసరావు .... పిటీషనరు / వాది
మరియు :
కిల్లి జగ్గారావు వగైరాలు .... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

**నోటీసు**

24 టు 26 రెస్పాండెంట్లుకు :
24. గూనూరు శ్రీకాంత్, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)
25. గూనూరు లక్ష్మి, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)
26. గూనూరు ప్రశాంతి, తండ్రి లేటు వెంకట సత్యనారాయణ (తండ్రి సింహాచలం)

ఈ ముగ్గురు నివాసం పాత లైబ్రరీ ఎదురుగా, లక్ష్మమ్మ గుడికి ఉత్తరదిశను గల ఇంటిలో, పెద వెలమ వీధి, చోడవరం గ్రామం మరియు మండలం, అనకాపల్లి జిల్లా. పై నెంబరు పిటీషనులో పిటీషనరు / వాది మిమ్ములను పై దావాలో 24, 25, 26 ప్రతివాదులుగా చేర్చమని పై నెంబరు పిటీషను దాఖలుచేసి యున్నాడు. సదరు పిటీషను తే. 20.10.2023 దీ కి వాయిదా అయి ఉన్నది. కావున సదరు పిటీషను వాయిదా నాడు పై కోర్టులో ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల, తెలియజేసుకొనవలెను. లేనియెడల పై పిటీషను మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
చోడవరం — కె. భాస్కర్‌దాస్, పిటీషనరు/వాది తరపు వకీలు
తే.03.10.2023 — ఫోను నెం. 9440042677